అల్లరి
ALLARI

మారిన మార్జాలం!

కథ

ఒక చెట్టుపై పిచ్చుక గూడుకట్టుకొని, తన పిల్లలతో నివాసం ఉన్నది. అదే చెట్టుతొర్రలో ఒక ఉడుత ఉండేది. అవి రెండూ మంచి నేస్తాలు. ఒకరోజు అక్కడికి ఒక పిల్లి వచ్చింది. పిచ్చుక పిల్లలను తినాలని పథకం పన్నింది. ముందుగా ఉడుతతో తియ్యని మాటలు చెబుతూ, స్నేహం చేస్తానని అన్నది. అప్పుడు ఉడుత.. ''నీ స్నేహం గురించి మొదట పిచ్చుకను అడుగు!'' అని చెప్పింది. పిల్లి వెళ్లి పిచ్చుకను అడిగితే.. అది ఒప్పుకోలేదు. పిల్లి మళ్లీ వెళ్లి ఉడుతను బతిమాలింది. ''నేను పిల్లినైనంత మాత్రాన మీకు అపకారం చేస్తానా? కొన్ని రోజులు నాతో స్నేహం చేస్తే మీకే నా గుణం తెలిసిపోతుంది. ఆ తర్వాత నచ్చకుంటే నేనే వెళ్లిపోతాను'' అని అన్నది. ఆ మాటలకు ఉడుత కరిగిపోయింది. పిచ్చుకను సమదాయించి, పిల్లితో స్నేహానికి ఒప్పించింది. తన పథకం ఫలించినందుకు పిల్లి ఎంతో సంతోషించింది. 'పిచ్చుక పిల్లలను ఎప్పుడు తిందామా!?' అని ఎదురుచూస్తూ ఉన్నది. ఇంతలో అక్కడికి ఒక పాము వచ్చి.. పిచ్చుక పిల్లలను తినడానికి చెట్టు ఎక్కబోయింది. ఆ సమయంలో అక్కడ తల్లి పిచ్చుక, ఉడుత లేవు. ఆహారం కోసం బయటికి వెళ్లాయి. అప్పటిదాకా బయట తిరిగి.. అప్పుడే చెట్టు దగ్గరికి వచ్చింది పిల్లి. పిచ్చుక పిల్లలను తినడానికి చెట్టు ఎక్కబోయింది. మాసింది. తన ఆహారం తినేదుకు ప్రయత్నిస్తున్న పామువై దానికి విపరీతమైన కోపం వచ్చింది. అందుకే, పాముతో భీకరంగా పోరాడింది. దాంతో పాము భయపడి పారిపోయింది. కానీ, పిల్లి మాత్రం గాయపడ్డది. అవి పోట్లాడుకుంటున్నప్పుడే.. పిచ్చుక, ఉడుత అక్కడికి వచ్చాయి. తన పిల్లల కోసం పిల్లి చేసిన ఉపకారాన్ని కొనియాడింది పిచ్చుక. పిల్లిని తప్పుగా అర్థం చేసుకున్నందుకు క్షమించమని అడిగింది. పిచ్చుక మాటలకు పిల్లి ఎంతో పొంగిపోయింది. దాని మనసు కరిగి.. తన ప్రవర్తనే మారిపోయింది. 'ఇప్పటి నుంచి మిత్రధర్మం పాటిస్తాను. పిచ్చుక పిల్లలకు అపకారం చేయను' అని మనసులోనే గట్టిగా నిర్ణయించుకున్నది. నాటి నుంచి పిచ్చుక, ఉడుత, వాటి పిల్లలకు ఏ ఆపద రాకుండా కాపాడుతూ వచ్చింది.

నీతి: మిత్రులకు ఉపకారం చేస్తే.. ఆ స్నేహం మరింత బలపడుతుంది.

- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య

దొరికిపోండి

పైన ఉన్న బుల్లి కుందేలు.. ఆ క్యారెట్లన్నీ తినుకుంటూ, తల్లిని చేరే దారి చూపండి.

పజిల్

పైన ఉన్న కుక్క బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.

చెప్పుకోండి

1. భారత అత్యున్నత పౌర పురస్కారం ఏది?
2. 'ది లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' ఏ దేశంలో ఉన్నది?
3. కోడిగుడ్డు తెల్లసొనలో ఉండే ప్రొటీన్ ఏది?

ఐటెమ్ ర్యాంక్

సోహెద్. మధుప్రియ
రాయిలాపూర్.

ఓంగ్ ట్విస్టర్స్

Fresh French fried fly fritters.

పెద్దల మాట

బలంగా పోరాటం చేయకపోయినా, ధైర్యంగా సవాళ్లను స్వీకరించకపోయినా సగం అపజయం పొందినట్లే.

- నేతాజీ సుభాష్ చంద్రబోస్

ఆ ఒక్కటేంటి?



ఇచ్చిన ఆధారాలను బట్టి సరైన పదాన్ని కనుక్కోండి.

బడ్డపట్టి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.
Private
Ex : Rat

జవాబులు :

ఆ ఒక్కటేంటి? : CHICKEN
1. ఐ 2. ఐ 3. ఐ
దొరికిపోండి : ఫ్రెండ్‌షిప్

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా : zindagi@ntnews.com

మ్యానిఫెస్టోతో దిమ్మతిరగడం ఖాయం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాములునాయక్, పక్కన ఎంపీ నామా, బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్

- దేశం అబ్బురపడేలా రాష్ట్రంలో ప్రగతి
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం
- వైరాలో బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ విజయం తథ్యం
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం ఎంపీ నామా
- హాజరైన ఎమ్మెల్యే రాములునాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్

కొణిజర్ల, అక్టోబర్ 8 : వరంగల్‌లో ఈనెల 16న సీఎం కేసీఆర్ విడుదల చేసే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు దిమ్మతిరగడం ఖాయమని, రాష్ట్ర ప్రజలకు ఏమి కావాలో సీఎం కేసీఆర్‌కు తెలుసని, ఢిల్లీలో ఉండే కాంగ్రెస్ గులాములకు ఏమి తెలుసని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రశ్నించారు. మంగాపురంలోని డీబీఆర్ ఫంక్షన్ హాల్‌లో కొణిజర్ల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. తొలుత సిద్ధినగర్ క్రాస్ రోడ్డు నుంచి మంగాపురం వరకు ఎంపీ నామా, వైరా ఎమ్మెల్యే రాములునాయక్, మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు పూలవర్షం, భారీ ద్విచక్ర వాహన ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమ్మేళనంలో ఎంపీ నామా మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఖమ్మం పార్లమెంట్ సెగ్మెంట్‌లో అత్యధిక మెజార్టీ సాధించిన మండలం కొణిజర్ల అని, రాజకీయ చైతన్యం కలిగిన మండలంపై తనకు అభిమానం ఎక్కువ అని అన్నారు. ఓ పైపు ఖమ్మం నగరానికి, మరోవైపు వైరా నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో ఉన్న కొణిజర్ల మండలం ప్రియాశీలక మైందన్నారు. స్థానికంగా బలమైన నాయకత్వం ఉన్న కొణిజర్ల మండలంలో ఈసారి కారు గుర్తుకు అత్యధిక మెజార్టీ రావాలని ఆకాంక్షించారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పెద్ద పెద్ద పోస్టర్లు ఏర్పాటు చేసిందని, ఢిల్లీలో ఉండే కాంగ్రెస్ గులాములకు ప్రజావసరాలు ఏమి తెలుసన్నారు. తొమ్మిదేళ్లలో దేశంలో ఎక్కడా లేని ప్రగతిని తెలంగాణ రాష్ట్రం సాధించిందన్నారు. రైతుబిడ్డగా ప్రభుత్వ విధానాలను గర్విస్తున్నానని, రూ.73 వేల కోట్లు రైతుబంధు అందించిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మూడోసారి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం ఖాయమని, మదన్‌లాల్‌ను బంపర్ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేద్దాం : లావుడ్యా రాములునాయక్, వైరా ఎమ్మెల్యే

వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ మరోమారు విజయ ఢంకా మోగించి హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. గత ఎన్నికల్లో తనకు, మదన్‌లాల్‌కు కలిపి లక్ష పైచిలుకు ఓట్లు పోలయ్యాయని, ఇప్పుడు ఇద్దరం కలిసి పని చేస్తున్నందున అంతకు మించి ఓట్లు కారు గుర్తుకు పోల్ కావాలని, 50వేల పైచిలుకు మెజార్టీ సాధించేలా కార్యకర్తలంతా కృషి చేయాలన్నారు. రాష్ట్ర సమస్యలను పార్లమెంట్‌లో నిత్యం ప్రస్తావించే నామా నాగేశ్వరరావు నాయకత్వంలో వైరా నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురనున్నదని, మదన్‌లాల్ అభ్యర్థిత్వానికి తాను పూర్తిగా మద్దతు ఇస్తానన్నారు.

ఆశీర్వదించండి..: బానోతు మదన్‌లాల్, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి

ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మిగిలిన ఉన్న సమస్యలను పరిష్కరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని, తన శక్తి మేర ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ పేర్కొన్నారు. చిన్న చిన్న విభేదాలను పక్కన పెట్టి శక్తికి మించి పని చేయాలన్నారు. చైతన్యవంతమైన కొణిజర్ల మండలంలో బీఆర్ఎస్ నాయకత్వం, ఓటరు విజ్ఞతతో ఆలోచించి పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. రైతుబంధు జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతు సంక్షేమ కార్యక్రమాలు కేసీఆర్ సారథ్యంలో మాత్రమే కొనసాగుతున్నాయని, అందుకే దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వై.చిరంజీవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, జడ్పీటీసీ పోట్ల కవిత, వైస్ ఎంపీపీ దేరంగుల వెంకటరమణ, కిలారు మాధవరావు, చెరుకుమల్లి రవి, పాట్ల శ్రీను, బోడపాతుల బాబు, దేరంగుల బ్రహ్మం, పాముల వెంకటేశ్వర్లు, కిలారు కిరణ్, దొడ్డపునేని రామారావు, చల్లగుండ్ల బుజ్జి, జడ మల్లేశ్, సాయిన్ని నర్సయ్య, బండారు కృష్ణ, షేక్ మాలాన, సర్పంచ్‌లు చల్లా మోహన్‌రావు, కొడా కాంతమ్మ, షేక్ అప్జల్‌బీ, రాయల నాగేశ్వరరావు, మాన్‌సింగ్, రోషన్‌బేగ్, చిరంజీవి, నాయకులు బూర ప్రసాద్, చల్లగుండ్ల రమేశ్, దావా విజయ్, అనుమోలు శ్రీని వాసరావు, వడ్డముడి శివ, రావుల వెంకటయ్య, భుక్యా మీటు, భుక్యా రాంలాల్, గోదె కృష్ణ, షేక్ దాదా సాహెబ్, దరావత్ బాబులాల్, చల్లా నర్సిం హారావు, నల్లపాటి నర్సింహారావు, రవిచంద్ర, మట్టా బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే నా దేవుళ్లు

- సీఎం కేసీఆర్ పథకాలే దేశానికి ఆదర్శం
- గృహలక్ష్మి ప్రాసీడింగ్స్ పంపిణీలో ఎమ్మెల్యే వనమా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 8 : నియోజకవర్గ ప్రజలు నా దేవుళ్లని, నేను పూజారిని మాత్రమేనని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పేదోడి సొంతింటి కలను సాకారం చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఆదివారం మండలంలోని సుమారు 450 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రాసీడింగ్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే దేశానికి ఆదర్శమని అన్నారు. ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూర్చడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కొందరు డబ్బు సంచులతో ఎన్నికల్లో మీ ముందుకొస్తున్నారని, వారితో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా సోనా, మున్సిపల్ వైస్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో శ్రీనివాస రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ వైస్ చైర్మన్ మండె వీరభద్రంరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూ ఘర్ కమిటీ చైర్మన్ అన్సర్‌పాషా, సొసైటీ వైస్ చైర్మన్ కాటిపూడి జగన్, మండల పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, ఏఎంటీసీలు కొల్లు పద్మ, స్వాతి, బాబురావు, మూర్తి, కోఆప్షన్ సభ్యు డు జక్కుల సుందర్, సర్పంచ్‌లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, ఉప సర్పంచ్‌లు, వీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆకలి తీర్చే అద్భుత పథకం

'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకం అమలు మంచి నిర్ణయం
ఉదయమే పిల్లల కడుపు నింపుతున్న సీఎం కేసీఆర్‌ను మరువం
చదువుపై విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా దోహదం
హర్షం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

విద్యార్థుల ఆకలి తీర్చే అద్భుత పథకం 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' అని పేద విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ తీరును కొనియాడుతున్నారు. తమ పిల్లలకు అంత పొద్దున్నే టిఫిన్ను పెట్టే స్థాయి లేని బాధ్యతను సీఎం కేసీఆర్ తీసుకోవడం మంచి పరిణామమని, సంతోషకరమని మెచ్చుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 'మధ్యాహ్నం సన్నబియ్యంతో వంట చేసి భోజనం వడ్డించడం.. విద్యాసంవత్సరం ప్రారంభానికే పాఠ్య పుస్తకాలు, రెండు జతల దుస్తులు అందించిన ప్రభుత్వం ఇప్పుడు 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకాన్ని ప్రారంభించడం ఎప్పటికీ మరిచిపోలేం. మా బాధ్యతను ఎత్తుకున్న సీఎం కేసీఆర్‌ను జీవితాంతం గుర్తుంచుకుంటాం' అని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. - ఖమ్మం ఎడ్యుకేషన్/సత్తుపల్లి రూరల్/వైరాటౌన్, అక్టోబర్ 8

అల్పాహార పథకం గొప్ప వరం

మా లాంటి పేద కుటుంబాల్లో పోషకాలతో కూడిన ఆహారం అందదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తోపాటు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుస్తులను ప్రభుత్వం అందిస్తున్నది. మధ్యాహ్న భోజనంతోపాటు ఇప్పుడు ప్రవేశపెట్టిన సీఎం అల్పాహార పథకం మా లాంటి నిరుపేద విద్యార్థులకు గొప్ప వరం. ఇంటి దగ్గర దొరకని పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్న సీఎం కేసీఆర్ సార్‌కు సర్వదా కృతజ్ఞతలు.

- గోపి, పదో తరగతి విద్యార్థి, జీహెచ్ఎస్, వైరా

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన అల్పాహార పథకం చాలా బాగుంది. మా ఇద్దరు పిల్లలు పాత సెంటర్‌లోని ప్రాథమిక పాఠశాలలో 2, 3వ తరగతి చదువుతున్నారు. గతంలో ఇంటి వద్దే టిఫిన్ చేసి పాఠశాలకు వెళ్లేవారు. అక్కడ మధ్యాహ్న భోజనం తినేవారు. కానీ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహార పథకంలో భాగంగా ఇక నుంచి ఉదయమే పాఠశాలకు వెళ్లి అక్కడే టిఫిన్, భోజనం చేయడం అభినందనీయం. ఇలాంటి పథకం ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

- రామల లాజర్, విద్యార్థుల తండ్రి, సత్తుపల్లి

మా లాంటి పేదలకు అవసరం

ఉదయమే అమ్మా నాన్న వేర్వేరు పనులకు వెళ్లేందుకు సిద్ధమయ్యేవారు. నేను ఉదయమే పాఠశాలకు వెళ్లేందుకు రెడీ అయి హడావుడిగా బయలుదేరేవాడిని. ఇంట్లో అప్పటికే అమ్మకు టిఫిన్ తయారు చేసేందుకు టైం ఉండేది కాదు. దీంతో ఖాళీ కడుపుతోనే పాఠశాలకు వచ్చేవాడిని. తెలంగాణ ప్రభుత్వం అల్పాహార పథకాన్ని ఏర్పాటు చేయడం మా లాంటి పేద పిల్లలకు ఎంతో అవసరం. పోషకాలు ఉండే ఆహారం ఉదయమే అందిస్తున్న సీఎం కేసీఆర్ సార్‌కు కృతజ్ఞతలు.

- అర్షద్, పదో తరగతి విద్యార్థి, జీహెచ్ఎస్, వైరా

పిల్లలు బడినే ఇష్టపడుతున్నారు

మా పాప చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నది. ఇప్పటికే ఉదయం రాగి జావ అందిస్తున్నారు. తాజాగా ముఖ్యమంత్రి అల్పాహార పథకం పేరుతో విద్యార్థులకు రోజూ టిఫిన్ అందించడం సంతోషంగా ఉంది. మా పిల్లలు ఇంటి కంటే ఎక్కువగా బడిలో ఉండడానికే ఇష్టపడుతున్నారు. ఉదయం టిఫిన్ దగ్గరుంచి మధ్యాహ్నం రాత్రి వరకు మంచి భోజనం అందిస్తున్నారు. రాత్రి ఒక్కపూట మాత్రమే ఇంట్లో భోజనం చేస్తున్నారు. పౌష్టికాహారం అందించడమే కాకుండా ఆంగ్లంలో బోధన చేస్తూ విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తున్నారు.

- షేక్ యాసుబ్‌బాబు, రజియా, ఖమ్మం రోటరీ నగర్ స్కూల్ విద్యార్థిని తల్లిదండ్రులు

'సీఎం బ్రేక్‌ఫాస్ట్' మంచి పథకం

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉదయం టిఫిన్ అందించాలనే ప్రభుత్వ ఆలోచన ఎంతో గొప్పది. సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం చాలా బాగున్నది. నిన్న ఉదయం పాఠశాలలో పలు రకాల వెరైటీలతో కూడిన టిఫిన్ తిని పిల్లలు ఇంటికొచ్చిన ఆనందంతో చెబుతుంటే చాలా సంతోషం అనిపించింది. మా లాంటి పేదల పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడుల్లో అన్ని సౌకర్యాలను కల్పించి ఉచితంగా నాణ్యమైన భోదన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎంతో రుణపడి ఉంటాం.

- మస్తాన్‌బీ, బాబావలి, ఖమ్మం రోటరీ నగర్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు

- పర్యావరణ పరిరక్షణకు పాల్వంచ మున్సిపాలిటీ వినూత్న ఆలోచన
- ప్లాస్టిక్ నివారణకు అంచెలంచెల ప్రణాళికలు
- మెప్మా ఆధ్వర్యంలో భర్తన్ బ్యాంక్ ఏర్పాటు
- మహిళా సమాఖ్య ద్వారా నిర్వహణ
- శుభకార్యాలకు నామమాత్రపు కిరాయికి వంట సామగ్రి

ఇది అమ్మదీవెన స్టీల్ బ్యాంక్

స్టీల్ బ్యాంకును పరిశీలిస్తున్న కమిషనర్ ఎ.స్వామి

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 8: నిత్యజీవితంలో ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి వాటి స్థానంలో పర్యావరణ హిత వస్తువులు వినియోగించాలని ప్రభుత్వం పదే పదే సూచిస్తున్నది. చిరు వ్యాపారులు, కిరాణ దుకాణ నిర్వాహకులు 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న కవరును మాత్రమే వినియోగదారులకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రజలు క్లాత్, జూట్ బ్యాగులు వినియోగించాలని ప్రోత్సహిస్తున్నది. తత్ఫలితంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సమాఖ్యలనూ భాగస్వాములను చేస్తున్నది. దీనిలో భాగంగా పాల్వంచలో మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో స్టీలు (భర్తన్) బ్యాంక్ ఏర్పాటు చేసింది. స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలను 'అమ్మదీవెన' మహిళా సమాఖ్యకు అప్పగించింది. సమాఖ్య ఫంక్షన్లు నిర్వహించే వారికి నామమాత్రపు కిరాయితో వంట, టెంట్ సామగ్రి అందిచనున్నది. సమాఖ్య రూ.1.65 లక్షలతో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసింది. ఇక్కడ ఒకేసారి 500 మంది వండిపెట్టేంత 18 రకాల వస్తువులు అందుబాటులో ఉన్నాయి.

రేట్లు ఇలా..

భోజన ప్లేటు ఒక్కంటికి రోజుకు రూ.2, టిఫిన్ ప్లేట్లకు రూ.1.50, మంచినీటి గ్లాసు రూ.1, టీ గ్లాసు రూ.0.50 రూ.20, లాడిల్స్ (కుర్రి సర్వింగ్ స్పూన్) రూ.5, ట్రైస్ గరిటె రూ.5, వాటర్ జగ్ రూ.10, కట్లరి ట్రే రూ.10, చిన్న స్టీల్ ట్రే రూ. 5, వేస్ట్ టబ్ రూ.100, జాలి టబ్స్ రూ.100, వంట గిన్నెలు (40 కిలోలు, 20 కిలోలు, 10 కిలోలు) రూ.200 కిరాయి చెల్లించాల్సి ఉంటుంది.

ఆర్థిక బలోపేతానికి ఊతం

స్టీలు బ్యాంకును 'అమ్మదీవెన' మహిళా సమాఖ్య నిర్వహించనున్నది. టెంట్ హౌస్ నిర్వాహకుల కంటే ఇంకా తక్కువ కిరాయితోనే సంఘం వీటిని అద్దెకు ఇవ్వనున్నది. అలా వచ్చిన అద్దెలతో పట్టణ సమాఖ్య సభ్యుల ఆర్థికంగా ఎదగనున్నారు. ఫంక్షన్లలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడడంలో సమాఖ్య సభ్యులు భాగస్వాములు అవుతూనే తామూ ఆర్థికంగా ఎదగనున్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసమే..

ప్రస్తుతం నిర్వహించే ప్రతి శుభకార్యంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పెరిగిపోయింది. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీలు వస్తువులను వినియోగించాలనే ఉద్దేశంతో పట్టణంలో స్టీలు బ్యాంకు ఏర్పాటు చేయించాం. తద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు మహిళా సమాఖ్య సభ్యులకూ ఉపాధి దొరుకుతుంది.

- ఎ.స్వామి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్

అల్పాహార పథకం హర్షణీయం

సీఎం కేసీఆర్ ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మన ఊరు-మన బడి ద్వారా తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేసింది. అలాగే విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండేందుకు ఉదయం పూట సీఎం కేసీఆర్ బ్రేక్‌ఫాస్ట్‌తో పథకాన్ని చేపట్టడం హర్షణీయం. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అనంతరం రాగిజావ పథకాలు చేపట్టిన గొప్ప మానవతావాది సీఎం కేసీఆర్.

- యసమాల అజయ్, సత్తుపల్లి